సాక్షి తిరుపతి

ఆదివారం । 21 । జనవరి । 2024



ఉపాధి కేంద్రంగా డ్రైవింగ్ స్కూల్

తిరుపతి అలిపిరిలోని ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ ఉపాధి కేంద్రంగా మారిందని డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. - 8లో



నేడు 'సాధికార యాత్ర'

నాయుడుపేటలో ఆదివారం సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. - 8లో



ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తం

ఎన్నికల రానున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని డీఐజీ అమ్మిరెడ్డి తెలిపారు. - 8లో

న్యూస్‌రీల్

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి



మాట్లాడుతున్న డీఏఓ ప్రసాద్‌రావు

తిరుపతి అర్బన్ : రబీ సీజన్‌కు సంబంధించి రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదుతో పాటు ఈకేవైసీ చేయించుకోవాలని డీఏఓ ప్రసాద్‌రావు తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మిచాంగ్ తుపాను ప్రభావంతో వరి పంట దెబ్బతిన్న నేపథ్యంలో 80శాతం రాయితీపై రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఆర్‌బీకేలను సంప్రదిస్తే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను పూర్తిగా తెలుసుకోవచ్చని సూచించారు. రైతులకు కావాల్సిన ఎరువులు సైతం పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నట్లు వివరించారు. ఆర్‌బీకేల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఏడీఏ ధనంజయరెడ్డి, ఉద్యానశాఖ అధికారి దశరథరామిరెడ్డి, సూక్ష్మ సేద్య అధికారి సతీష్, మత్స్యశాఖ జిల్లా అధికారి నాగరాజు, నీటిపారుదలశాఖ అధికారి వెంకటరమణ, విద్యుత్‌శాఖాధికారి రవిచంద్ర, పట్టుపరిశ్రమ అధికారి గీతారాణి, రైతు కమిటీ సభ్యులు గంగాధర్,శేషరెడ్డి, శాస్త్రవేత్త కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్‌కు అవకాశం

తిరుపతి ఎడ్యుకేషన్ : ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ పొందేందుకు మరో అవకాశం కల్పించినట్లు డీఈఓ శేఖర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 22 నుంచి 30వ తేదీ వరకు అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఇదివరకు స్పెల్-1లో రిజిస్ట్రేషన్ చేసుకుని అడ్మిషన్ ఫీజు చెల్లించిన అభ్యర్థులు పాత రిజిస్ట్రేషన్ నంబరుతో రుసుము చెల్లించి కొనసాగవచ్చన్నారు. అయితే ప్రస్తుతం నిర్వహిస్తున్న పీసీసీ తరగతుల సెంటర్లలోనే అనుమతిస్తారని, వీటిని స్పెల్-2 నూతన అడ్మిషన్లుగా పరిగణిస్తారని వివరించారు. స్పెల్-2లో అడ్మిషన్లు పొందిన అభ్యర్థులు జూన్/జూలైలో నిర్వహించే పరీక్షలకు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.

17 నుంచి గోవిందరాజస్వామి తెప్పోత్సవాలు

తిరుపతి కల్చరల్ : శ్రీగోవిందరాజస్వామి వారి తెప్పోత్సవాలు ఫిబ్రవరి 17 నుంచి 23వ తేదీ వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ప్రతి రోజూ సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల వరకు ఉభయ దేవేరీలతో కలిసి స్వామివారు తెప్పపై విహరిస్తూ భక్తులకు దర్శనమివ్వనున్నారు. 17న కోదండరాముడు, 18న పార్థసారథి, 19న కల్యాణ వేంకటేశ్వరుడు, 20న ఆండాళ్ అమ్మవారితో కలిసి శ్రీకృష్ణస్వామి వారు పుష్కరిణిలో జలవిహారం చేయనున్నారు. మిగిలిన మూడు రోజుల్లో గోవిందరాజస్వామి వారు తెప్పపై పుష్కరిణిలో ప్రదక్షిణలు చేస్తూ అనుగ్రహించనున్నారు.

29 నుంచి ఏపీఈఆర్‌సీ ప్రజాభిప్రాయ సేకరణ



సంతోషరావు, సీఎండీ, ఎస్పీడీసీఎల్

తిరుపతి రూరల్: ఆర్థిక ఆవశ్యకత, విద్యుత్ చార్జీలకు సంబంధించి ఎస్పీడీసీఎల్ సమర్పించిన ప్రతిపాదనలపై ఈనెల 29వ తేదీ నుంచి ఏపీఈఆర్సీ వర్చువల్‌గా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుంది. శనివారం ఈమేరకు ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోష రావు మాట్లాడుతూ విశాఖపట్నంలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి మూడు రోజులపాటు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఆన్‌లైన్ ద్వారా ప్రజాభిప్రాయం సేకరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సభ్యులు ఏపీఈఆర్సీ ఠాకూర్ రామ్ సింగ్, వెంకట రామారెడ్డి, ఇతర అధికారులు పాల్గొంటారని వెల్లడించారు. వినియోగదారులు లైవ్ స్ట్రీమింగ్ లింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించవచ్చని పేర్కొన్నారు.

అతివకు చేయూత

ఒకప్పుడు వంటింటి కుందేళ్లుగా అపహాస్యానికి గురైనవారు నేడు అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఆంక్షల సంకెళ్లలో అవస్థలు పడినవారు ఆకాశంలో సగం అని సగర్వంగా నిలబడుతున్నారు. కట్టుబాట్ల ముసుగులో మగ్గిపోయినవారు కీర్తిపతాకను ఎగురవేస్తున్నారు. నేనున్నానంటూ సరైన నాయకుడు అండగా నిలిస్తే అన్ని రంగాల్లో దూసుకెళతామని నిరూపిస్తున్నారు. ఈ క్రమంలోనే మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న వైఎస్సార్ చేయూతకను అందిపుచ్చుకున్నారు. ప్రభుత్వం ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుంటూ కుటుంబానికి చేదోడుగా నిలుస్తున్నారు. ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు దూసుకుపోతున్నారు.



- మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు
- వైఎస్సార్ చేయూత పథకం కింద భరోసా
- ఇప్పటి వరకు మూడు విడతలుగా నగదు జమ
- నాలుగో విడత సాయానికి సన్నాహాలు
- ఆర్థికాభివృద్ధి బాటలో ఆడపడుచులు



ఆసరా చెక్కు అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, మేరిగ మురళీధర్ తదితరులు (ఫైల్)



చేయూత లబ్ధిదారుల సమావేశం (ఫైల్)

సైదాపురం : మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది.గతంలో ఎన్నడూ లేని విధంగా పేద, మధ్య తరగతి వర్గాల మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తోంది. ముఖ్యంగా 45 ఏళ్లు దాటిన అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ చేయూత పథకం కింద సాయం అందిస్తోంది. ఏలా క్రమం తప్పకుండా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తోంది. అందులో భాగంగా ఇప్పటి వరకు మూడు విడతలుగా ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. నాలుగో విడద నగదు సాయం చేసేందుకు సన్నద్ధమవుతోంది.

నేనున్నానంటూ..

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రధానంగా మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడంపై దృష్టి సారించారు. అందులో భాగంగనే వైఎస్సార్ చేయూత పథకానికి శ్రీకారం చుట్టారు. 45ఏళ్లు పైబడిన ఎస్సీ,ఎస్టీ, బీసీ మహిళలకు ఏటా రూ.18,750 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి నిధులు జమ చేస్తున్నారు. ఇప్పటి వరకు మూడు విడతలు పూర్తవగా, నాలుగో విడత నగదును ఫిబ్రవరి 5వ తేదీన విడుదల చేసేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. చేయూత నగదుతోపాటు బ్యాంకు రుణాలను సైతం ఆడపడుచులకు మంజూరు చేస్తున్నారు. తద్వారా మెరుగైన జీవన స్థితిగతులను అందించేలా కార్యాచరణ అమలు చేస్తున్నారు.

సొంతంగా నిలబడేలా..

ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని మహిళలు సైతం సక్రమంగా అందిపుచ్చుకుంటున్నారు. చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ సొంతంగా తమ కాళ్లపై నిలబడి మహరాణులుగా రాణిస్తున్నారు. తమ కుటుంబాలకు ఆర్థికంగా భరోసా ఇస్తున్నారు. ఈ క్రమంలోనే సచివాలయ సిబ్బంది సైతం వైఎస్సార్ చేయూత లబ్ధిని అర్హులందరికీ అందించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చే దిశగా అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నారు.

వెంకటగిరి నియోజకవర్గంలో మూడు విడతల 'చేయూత' సమాచారం

మండలం	లబ్ధిదారుల సంఖ్య	జమ చేసిన మొత్తం రూ.
వెంకటగిరి పట్టణం	3,029	17,03,81,250
వెంకటగిరి రూరల్	2,150	12,09,37,500
సైదాపురం	3,146	17,69,02,500
రాపూరు	3,177	17,87,06,250
కలువాయి	2,685	15,10,01,250
బాలాయపల్లె	1,997	11,23,31,250
డక్కిలి	2,714	15,26,62,500

నాలుగు విడతల్లో రూ.141 కోట్లకు పైగా..

వైఎస్సార్ చేయూత పథకం కింద వెంకటగిరి నియోజకవర్గంలో మూడు విడతల్లో మొత్తం 18,898 మంది మహిళలకు లబ్ధి చేకూర్చారు. వారి బ్యాంకు ఖాతాల్లో మొత్తం రూ.106,30,12,500 నగదు జమ చేశారు. ఇక నాలుగో విడత కింద రూ.35,43,37,500 జమ చేయనున్నారు. దీంతో ఒక్క వెంకటగిరి నియోజకవర్గంలోనే మహిళలకు రూ.141కోట్లపైగా లబ్ధి చేకూరనుంది.

ఆనందంగా జీవిస్తున్నాం..



నాభర్త కూలీ పనులకు వెళ్లేవాడు. వచ్చే కొద్దిపాటి సంపాదనతోనే పొట్టపోసుకునే పరిస్థితి. జగనన్న మూడు విడతల్లో ఇచ్చిన వైఎస్సార్ చేయూతను సద్వినియోగం చేసుకున్నా. ఊటుకూరు బస్టాండ్‌లోనే కూరగాయలు వ్యాపారం పెట్టుకున్నా. డ్వాక్రా రుణ మాఫీ, సున్నా వడ్డీ, జగనన్న తోడు పథకాలు వచ్చాయి. ప్రస్తుతం నెలకు రూ.15వేలకు తక్కువ కాకుండా ఆదాయం వస్తోంది.ఆడబిడ్డలకు పెళ్లి చేశాం. ఇప్పుడు ఆనందంగా జీవిస్తున్నాం.

– పసుపల పద్మమ్మ, ఊటూకూరు

ఎంతో మార్పు



వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఏటా రూ.18750 రూపాయల నగదను నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు. దీంతో మా వ్యాపారాన్ని మరింతగా విస్తరించుకునేందుకు మార్గం ఏర్పడింది. జగనన్న పుణ్యమా అని మేము ఆర్థికంగా నిలదొక్కుకున్నాం. మా జీవితాల్లో ఎంతో మార్పు వచ్చింది.

– చల్లా ధనమ్మ, కలువాయి

రుణపడి ఉంటాం



నా భర్త గోపి గ్రామంలోనే చిన్న టిఫిన్ అంగడి నిర్వహిస్తున్నాడు. ఇద్దరు కుమార్తెల్లో పెద్దమ్మాయికి పెళ్లి చేశాం. అప్పుల్లో పడిపోయామనుకునే సరికి వైఎస్సార్ చేయూత, ఆసరా పథకాల నగదు వచ్చింది. ప్రభుత్వం అందించిన సాయంతో చీరల వ్యాపారం ప్రారంభించా. కుటుంబానికి చేదోడుగా నిలిచా. అప్పుల ఊబిలో చిక్కుకుని ఇబ్బందులు పడాల్సిన మమ్మల్ని ముఖ్యమంత్రి జగనన్నే ఆదుకున్నారు. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాం.

– తాతా గౌరి, ఊటుకూరు

కొండంత అండ



వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతో మా జీవితాలు మారిపోయాయి. జగనన్న పాలనలో ఏటా క్రమం తప్పకుండా వైఎస్సార్ చేయూత పథకం ద్వారా సొమ్ము అందుతోంది. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో కూడా వైఎస్సార్ చేయూత నగదే మాకు కొండంత అండగా నిలిచింది.

– దంతాల సరస్వతి, రాపూరు

ఎనలేని సాయం



మాది ప్రొవిజన్, ఫాన్సీ వ్యాపారం. వైఎస్సార్ చేయూత , ఆసరా పథకం ద్వారా మా చెన్నకేశవస్వామి పొదుపు గ్రూపునకు సుమారు 2.50 లక్షలు లబ్ధి చేకూరింది. ఆసొమ్ములో నావాటాతో పాటు వైఎస్సార్ చేయూత పథకం ద్వారా వచ్చిన మొత్తంతో వ్యాపారాన్ని మరింతగా వృద్ధి చేసుకున్నా. కష్టకాలంలో జగనన్న చేసింది ఎనలేని సాయం. ఆయన మేలు జీవితంలో మరువలేం.

– సాయి వరలక్ష్మి, కలువాయి

మేలు మరువలేం



మాది పేద కుటుంబం.గతంలో కుటుంబ పోషణే కష్టంగా ఉండేది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చలువతో మా ఇబ్బందులు తీరాయి. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా వచ్చిన సొమ్ముతో చిరువ్యాపారం మొదలుపెట్టా. ఏటా వచ్చే నగదులో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకున్నా. అలాగే నాకు వితంతు పింఛన్ వస్తోంది. మా అత్తకు వృద్ధాప్య పెన్షన్ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే ఆసరా పథకం కింద కూడా లబ్ధి చేకూరింది. జగనన్న మేలు మరవలేం.

– ఎం.ఇందిరమ్మ, సైదాపురం

జగనన్నే రావాలి



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల హామీ కాకుండా మహిళా పక్షపాతిగా నిలిచారు. వైఎస్సార్ చేయూత పథకాన్ని ప్రవేశపెట్టి మాలాంటి పేద మహిళలకు అండగా నిలబడ్డారు. ఆయన సాయంతోనే చక్కగా చిన్న వ్యాపారం పెట్టుకుని చీకూ చింతా లేకుండా ఉంటున్నాం. పేదల బాగుకోసం ఇంతగా శ్రమించే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలి.

– మంగుదొడ్డి బుజ్జమ్మ, కలువాయి

భరోసా ఇచ్చారు



నా భర్త కొద్దిపాటి సంపాదనతో చాలీచాలని బతుకు మాది. అయితే జగనన్న మూడు విడతల్లో ఇచ్చిన వైఎస్సార్ చేయూతను సద్వినియోగం చేసుకున్నా. ఇంటి వద్దనే టిఫిన్ దుకాణం పెట్టుకున్నా. డ్వాక్రా రుణమాఫీ, సున్నావడ్డీ, జగనన్నతోడు పథకాలు అందించి జగనన్న భరోసా ఇచ్చారు. దీంతో గౌరవంగా కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి వచ్చింది. నెలకు రూ.10వేలు తక్కువ కాకుండానే ఆదాయం వస్తోంది.

– సరస్వతి, వెంకటగిరి

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



గతంలో ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా పేదలను ఎవరూ పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ వచ్చిన తర్వాతే మాలాంటి పేదలకు మేలు జరుగుతోంది. ముఖ్యమంత్రి జగనన్న పాలనలో వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ, జగనన్న తోడు ద్వారా లబ్ధి చేకూరింది. కష్టకాలంలో ఆర్థికంగా వెసులుబాటు వచ్చింది. ఇప్పటి వరకు తమ కుటుంబానికి రూ.1.80వేలు అందింది. ముఖ్యమంత్రికి ఎన్నిసార్లు కృతజ్ఞతలు చెప్పినా తక్కువే.

– నారాయణమ్మ, ఊటుకూరు

వేడుకగా హనుమాన్ చాలీసా శోభాయాత్ర



శోభాయాత్రలో కళాకారులు

తిరుపతి కల్చరల్: శ్రీహనుమద్ దీక్షా పీఠం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నగరంలో చేపట్టిన హనుమాన్ చాలీసా మహాయజ్ఞం శోభాయాత్ర అత్యంత వేడుకగా సాగింది. అయోధ్య శ్రీరామ మందిరం ప్రారంభం సందర్భంగా దుర్గాప్రసాద్‌స్వామీజీ ఆధ్వర్యంలో శ్రీరామచంద్ర పుష్కరిణి వేదికపై ఈ నెల 14వ తేదీ నుంచి వారం రోజులపాటు చేపట్టిన హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం ఘనంగా ముగిసింది. నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ నుంచి స్విమ్స్ సర్కిల్, రామచంద్ర పుష్కరిణి, ఎన్‌టీఆర్ సర్కిల్, బాలాజీ కాలనీ మీదుగా మహాయజ్ఞం వేదిక వరకు ఈ శోభాయత్ర అత్యంత భక్తి ప్రపత్తులతో కొనసాగింది.



శోభాయాత్రలో భక్తులు

ఆన్‌లైన్‌లో 'ఎంప్లాయిమెంట్' సేవలు

తిరుపతి అర్బన్ : ఉద్యోగార్థులు ఇకపై ఆన్‌లైన్‌లో ఎంప్లాయిమెంట్ సేవలు పొందవచ్చని కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో ఈ మేరకు పోస్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లు, మోడల్ కెరీర్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు, మొబైల్స్ ద్వారా కూడా ఎంప్లాయిమెంట్ సేవలు పొందవచ్చని వివరించారు. ఇందుకోసం అన్ని సేవలను నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సీఎస్) పోర్టల్‌తో అనుసంధానం చేశారన్నారు. ఈ క్రమంలో ఆన్‌లైన్‌లోనే ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్, రెన్యూవల్, అదనపు అర్హతల నమోదును సులువుగా చేసుకోవచ్చని సూచించారు. అభ్యర్థులు లాగిన్ అయితే వివరాలను ఎస్ఎంఎస్ చేస్తారని వెల్లడించారు. ఇతర సమాచారం కోసం 9441460 041 నంబర్‌లో సంప్రదించవచ్చని కోరారు. డీఆర్‌ఓ పెంచల కిషోర్, సబ్ ఎంప్లాయిమెంట్ అధికారి ఎస్.వెంకటరమణ పాల్గొన్నారు.

తిరుపతి సిటీ:ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సేవలు నేటి నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయని ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ అధికారి టి శ్రీనివాసులు తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్ సేవల కోసం https://employment.ap.gov.in వెబ్‌సైట్ సందర్శించాలని సూచించారు.

శ్రీకాళహస్తిలో 'రాములోరి మేడలు'



పోలి గ్రామంలో రామాలయం



ఓబులాయపలెలో..

శ్రీకాళహస్తి: రాష్ట్రవ్యాప్తంగా 2,872 రామాలయాలు నిర్మించాలని టీటీడీ సంకల్పించింది. శ్రీవాణి ట్రస్ట్ కింద ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. నియోజకవర్గంలో 105 శ్రీరామ మందిరాల నిర్మాణానికి టీటీడీని ఒప్పించారు. అందులో మొదటి దశ కింద ఇప్పటికే 81 ఆలయాల నిర్మాణం ప్రారంభించారు. ఏర్పేడు మండలంలో 32, తొట్టంబేడు- 24, శ్రీకాళహస్తి- 21, రేణిగుంట-1, శ్రీకాళహస్తి పట్టణం-3 రామాలయాలు నిర్మాణంలో ఉన్నాయి. మరో 24 ఆలయాలకు అనుమతులు వివిధ దశల్లో ఉన్నాయి. అలాగే 113 దేవాలయాలకుగాను గ్రామాల్లో స్థల సేకరణ చేపట్టారు.

వివాదాలు లేకుండా..

టీటీడీ వారు శ్రీవాణి ట్రస్టు ద్వారా రామాలయ నిర్మాణాలు చేపడుతున్న విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి వేగంగా స్పందించారు. గ్రామాల్లో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా స్థలాలు సేకరించారు. రెవెన్యూ శాఖ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్‌ను సమర్పించడంతో టీటీడీ సైతం అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు శ్రీవాణి ట్రస్టు ద్వారా ఆలయం కేటాయించిన గ్రామానికి రూ.10లక్షలు అందుతోంది. దీనికి గ్రామస్తులు కొంత సొమ్మును సేకరించుకుని అద్భుతంగా రామాలయాలను నిర్మించుకుంటున్నారు. అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ నేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దసంఖ్యలో రామాలయాలు నిర్మిస్తుండడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

ఉపాధి కేంద్రంగా డ్రైవింగ్ స్కూల్

తిరుపతి అర్బన్ : అలిపిరి ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన డ్రైవింగ్ స్కూల్ ఉపాధి కేంద్రంగా సేవలందిస్తోందని డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి తెలిపారు. శనివారం అలిపిరి డిపోలో హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కోసం శిక్షణ పూర్తి చేసుకున్న 24వ బ్యాచ్‌కి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అలాగే శిక్షణకు వచ్చిన 25వ బ్యాచ్‌కి స్వాగతం పలికారు. భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారికి దేశ విదేశాల్లో మంచి డిమాండ్ ఉందన్నారు. 2020 నుంచి అలిపిరి డ్రైవింగ్ స్కూల్‌లో 24 బ్యాచ్‌లకు శిక్షణ పూర్తి చేయడంతోపాటు 387 మందికి హెవీ లైసెన్స్‌లు ఇప్పించామని తెలిపారు.డ్రైవింగ్‌లోని మెలకువలతోపాటు మెకానిజంలోను పట్టుసాధించేలా ట్రైనింగ్ ఇస్తున్నట్లు వెల్లడించారు. శిక్షణానంతరం జిల్లాలోని 11 ఆర్టీసీ డిపోల్లో కాంట్రాక్ట్ విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎంవీఐ కుసుమ మాట్లాడుతూ డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఆదేశించారు. డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపల్ హరిబాబు మాట్లాడుతూ శిక్షణా సమయంలో మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్న వెల్లడించారు. ఈనెల 22వ తేదీ నుంచి 26వ బ్యాచ్‌కి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. వివరాలకు 7382882441 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు పుష్పలత, గోపాల్, అసిస్టెంట్ ఇంజినీర్ నాగేశ్వరరావు, స్కూల్ నిర్వాహకుడు రాము పాల్గొన్నారు.

SALC వారి హెచ్చరిక

తిరుపతి జిల్లా కలెక్టర్ వారి బంగ్లా ప్రక్కన (క్రిస్టియన్ హాస్టల్), SALC చర్చి వారి స్థలం, M.R. పల్లి తిరుపతి

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా మా కక్షిదారుల సౌత్ ఆంధ్ర లూథరన్ చర్చి, SALC సెంట్రల్ చర్చి ఆఫీసు, ఈస్ట్ మిషన్ కాంపౌండ్, తిరుపతి వారి తరఫున కోశాధికారి శ్రీ బి. అరుణోదయ కుమార్ గారు. OS No.52/2012, 4వ అదనపు జిల్లా జడ్జి కోర్టు తిరుపతి నందు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై క్రింద కనిన వారిపై దావాలో మనువు **పడియాల (శ్రీహరి, కె. సత్యనారాయణ, పి. కిషోర్ కుమార్ రెడ్డి,** పత్రి సుబ్బరామయ్య వగైరాలపై వేయడమైనది. సదరు దావా లో **IA No 37/2022 & IA No 241/2018** పెండింగ్ లో **24/01/2024** వ తేదీన వాయిదా ఉన్నది.

మా కక్షిదారులు SALC వారు OP No. 104/2016 నందు **పడియాల శ్రీహరి** వగైరాలపై దావాను సదరు షెడ్యూలు దాఖలా ఆస్తి గురించి వేసి పెండింగులో ఉన్నది. సదరు దావా **22/01/2024** తేదీన ప్రతివాదుల విచారణకై వాయిదా ఉన్నది.

WRIT అప్పీల్ 107/2019 & WRIT అప్పీల్ 108/2019 గౌ॥ హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, అమరావతిలో క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై, **ఐ. గిరిజ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్, అధికారులపై** అందు IA నెం. 4/2019 పిటీషన్లోని ఉత్తర్వులు ఏమనగా SALC ఇ-షెడ్యూల్ ఆస్తులపై విక్రయాలు జరపకూడదని CRP 1147/2012 గౌ॥ హైకోర్టు నందు ఇంజంక్షన్ ఉత్తర్వులు ఉన్నందున మరియు సదరు దావాలో బి. ప్రభువరణ్ కుమార్ వగైరాలు మరియు రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ అధికారులు కూడా సదరు దావాలో ఉన్నందున సదరు SALC ఇ-షెడ్యూల ఆస్తులన్నియూ ఇంజంక్షన్ ఉత్తర్వులు వున్న విషయాలు సంబంధిత అధికారులకు మరియు ఇతరులకు తెలిసియున్నది కావున క్రింది షెడ్యూలు ఆస్తులపై **ఎటువంటి లావాదేవీలు మరియు విక్రయాలు జరపకూడదని కోర్టు ఉత్తర్వులు జారీచేయడమైనది.**

పై కనిన దావాలను మరియు గౌ॥ హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వులను కప్పిపుచ్చి పై కనిన ప్రతివాదులు మరియు కొంత మందితో కలిసి సదరు షెడ్యూలు ఆస్తులపై తప్పుడు విషయాలతో అభిప్రాయం (Legal Opinion) సేకరించి సదరు Opinions మేరకు ప్రజల వద్దకు వారు, వారికి సంబంధించిన కొంత మంది సహచరులతో (ఏజెంట్స్) మోసపూరితమైన నామకార్ధ పత్రములు మరియు ఇతరత్ర పత్రములను సృష్టించి అమాయక ప్రజలను మోసగించి వారి వద్ద నుండి క్రైస్తవ భూములను అమ్ముతామని డబ్బులు తీసుకొనుటకు ప్రయత్నం చేయుచున్నారని, అట్టి వారిని నమ్మరాదని మా కక్షిదారులు SALC చర్చ్ ఈస్ట్ మిషన్ కాంపౌండ్ తిరుపతి వారికి సంబంధించిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై అట్టి తప్పుడు లావాదేవీలు సృష్టించిన చెల్లనేరవని **అట్టి లావాదేవీలపై మరియు అక్రమార్కులపై మా కక్షిదారులు SALC సంస్థ వారు చట్టపరంగా తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని తీవ్రంగా హెచ్చరించడమైనది.**

షెడ్యూలు:- తిరుపతి జిల్లా, శ్రీ బాలాజి రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి సబ్-డి., తిరుపతి అర్బన్ మండలం, ముత్యాలరెడ్డిపల్లి అమరావతి నగర్ చేరిన క్రిస్టియన్ హాస్టల్ నెం. 29రు తిరుపతి గ్రామ లెక్క దాఖలా, సర్వేనెం. 304 రుగా యుండి సబ్ డివిజన్ కాబడిన పిదప సర్వేనెం. 304/1రులో జాగాకు హద్దులు కొలతల వివరములు : **తూర్పు** : గిరిధర్ బాబు గారి డోర్ నెం. 9-66/1రు గల ఇల్లు, **పడమర:** యం.ఆర్. పల్లి రోడ్డు, **ఉత్తరం:** కలెక్టరు వారి బంగ్లా **దక్షిణం :** కెరియర్ లాంచర్ బిల్డింగ్. ఈ నాలుగు హద్దుల మధ్యన గల మార్పు చ.అ. 41730.93లు లేక చ.గ. 4636,77లు గల జాగాపూర మా సంస్థ SALC, ఈస్ట్ మిషన్ కాంపౌండ్ వారికి సంబంధించినది.

బి. అరుణోదయ కుమార్,కోశాధికారి సౌత్ ఆంధ్ర లూథరన్ చర్చి,సెంట్రల్ చర్చి ఆఫీస్ ఈస్ట్ మిషన్ కాంపౌండ్, తిరుపతి	మట్టా పురుషోత్తం రెడ్డి న్యాయవాది తిరుపతి

పల్లెబాటతో మరింతగా ప్రజల్లోకి..!



సమావేశంలో మాట్లాడుతున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

భాకరాపేట : పల్లె బాటతో మరింతగా ప్రజల్లోకి వెళుతున్నట్లు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. శనివారం చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులతో అభివృద్ధి, సంక్షేమంపై సమీక్షించారు. మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి నియోజక వర్గ పరిధిలోని పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే ప్రజలు సంక్షేమ నిధులతో ఆర్థిక పురోగతి సాధించారని వెల్లడించారు. ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి కానుకలు అందించడంతో పాటు విపత్తుల సమయంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అండగా నిలిచారని వివరించారు. ఇప్పటి వరకు పంచాయతీ అభివృద్ధి పనుల నిమిత్తం రూ.4 కోట్లు వరకు తుడా నిధులు కేటాయించామన్నారు. చిన్నగొట్టిగల్లు మండలంలో 13 పంచాయతీలు, ఎర్రావారిపాళెం మండలంలో 12 పంచాయతీలు ఉన్నాయన్నారు. ఒక్కో పంచాయతీకి మిగులు పనుల నిమిత్తం మొదటి దశలో రూ.30 లక్షల నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. పల్లెబాట కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీపీలు యుగంధర్‌రెడ్డి, రెడ్డెమ్మ, జెడ్పీటీసీ సభ్యులు స్వరూప, కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సప్తగిరి గ్రామీణ బ్యాంకు

(ప్రభుత్వ రంగ సంస్థ : ఇండియన్ బ్యాంకు చే ప్రాయోజితం) HO చిత్తూరు
రేణిగుంట శాఖ, రేణిగుంట, తిరుపతి జిల్లా

అనుబంధము - 'IV'-ఎ (రూల్ 8(6) యొక్క అంశాలు చూడండి)

స్థిరాస్తుల అమ్మకం కొరకు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకము ప్రకటన.

[illegible] ... "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అలాగే" "ఎక్కడ ఏమి ఉన్నది అక్కడ అలాగే" ప్రాతిపదికన వేలము ద్వారా తేది.09-02-2024 న విక్రయించబడుతుంది. [illegible]

[illegible] ... 15 రోజుల నోటీసుగా [illegible]

రుణగ్రహీత / తనఖాదారు : 1) శ్రీ [illegible] (ప్రొప్రయిటర్ : [illegible] ఎంటర్‌ప్రైజెస్), తండ్రి : [illegible], డి.నెం. 14-1143/12, [illegible] నగర్, రేణిగుంట, తిరుపతి (జిల్లా), పిన్-617520

హామీదారులు : 2) శ్రీ టి రమేష్, [illegible] చెట్టి, డి.నెం.3-106, బజారు వీధి, రేణిగుంట (మం), తిరుపతి (జిల్లా), పిన్-51750
3) శ్రీమతి [illegible], భర్త : [illegible], డి.నెం. 15/473/1-5, [illegible] నగర్, రేణిగుంట, తిరుపతి (జిల్లా), పిన్-617520

విషయం: **OD** అకౌంట్ నెం.50018680915 గురించి:
తేది.15-01-2024 నాటికి బకాయి రూ.22,06,680/- మరియు **తేది.16.01.2024** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు

డిమాండ్ నోటీసు తేది తేది.01-07-2023 | స్వాధీనత తేది 20-09-2023

ఆస్తి వివరములు : చిత్తూరు జిల్లా, రేణిగుంట మండలం, [illegible] గ్రామ పంచాయితీ, [illegible] సర్వే నెం.638/13 & 13 నందు ప్లాట్ నెం.28 లో 1980 చ.అ.లు లేదా 220 చ.గ.ల విస్తీర్ణం గల ఖాళీ స్థలము. మొత్తం విస్తీర్ణం : 1980 చ.అ.లు లేదా 220 చ.గ.లు. హద్దులు : తూర్పు : సర్వే నెం.628/13 లోని భూమి. పడమర : 40 అడుగుల వెడల్పు రోడ్. ఉత్తరం : ప్లాట్ నెం.27, దక్షిణం : ప్లాట్ నెం.29.

రిజర్వు ధర: రూ.14,08,000/- | ధరావతు : రూ.1,41,000/- | ముందస్తు బకాయిలు : లేవు

వేలం తేది, సమయం & ప్రదేశం: తేది.09-02-2024 (శుక్రవారం), మధ్యాహ్నం గం.3.00 లకు సప్తగిరి గ్రామీణ బ్యాంక్, రేణిగుంట శాఖ వద్ద
టెండరు సమర్పించుటకు ఆఖరు తేది : 09-02-2024, (శుక్రవారం) & మధ్యాహ్నం గం.2-00 వరకు

వివరముల కొరకు బ్యాంకు వెబ్‌సైట్ www.saptagirigrameenabank.in చూడగలరు. [illegible] 1. బ్రాంచి మేనేజర్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, రేణిగుంట బ్రాంచ్ [illegible].
2. [illegible] / చీఫ్ మేనేజర్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, హెడ్ ఆఫీస్, చిత్తూరు వద్ద
3. రీజనల్ ఆఫీస్ - సప్తగిరి గ్రామీణ బ్యాంక్-తిరుపతి వద్ద లభించును.
వివరములకు బ్రాంచ్ మేనేజర్, రేణిగుంట బ్రాంచ్, సెల్: 88868 44079 వారిని సంప్రదించగలరు.

ప్రదేశం : తిరుపతి
తేది : 16-01-2024

సం/- అధీకృత అధికారి
సప్తగిరి గ్రామీణ బ్యాంక్

ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తం

- క్రైమ్ మీటింగ్‌లో డీఐజీ అమ్మిరెడ్డి



మాట్లాడుతున్న డీఐజీ అమ్మిరెడ్డి, పక్కన ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

తిరుపతి క్రైమ్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం శ్రీపద్మావతీ మహిళా విశ్వవిద్యాలయంలోని సావేరి అతిథి గృహంలో నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే మూడు నెలలు అత్యంత క్లిష్టమని, ఏమాత్రం అలసత్వం వహించినా సమస్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఇంటిగ్రేట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలన్నారు. నిష్పక్షపాతంగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, ఎవరూ తప్పించుకోలేరు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినవారిని ఎలక్షన్ కమిషన్ ఉపేక్షించదని చెప్పారు. జిల్లాలోని లైసెన్స్‌డ్ ఆయుధాలను వెంటనే డిపాజిట్ చేసుకోవాలని ఆదేశించారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకే తిరిగి అప్పగించాలని సూచించారు. జిల్లాలోని పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. గంజాయి, మద్యం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేశారు. నిందితులపై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం నేర నియంత్రణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. సమావేశంలో ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి, ఏఎస్పీలు వెంకటరావు, కులశేఖర్, విమలకుమారి. రాజేంద్ర పాల్గొన్నారు.

పచ్చ పత్రికల విషపు రాతలు సహించం

- రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను అవమానించి మాట్లాడం దారుణం
- ఎస్వీయూ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్



ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల ప్రతులను దహనం చేస్తున్న విద్యార్థి విభాగం నాయకులు

తిరుపతి సిటీ: 'పచ్చ' పత్రికల విషపు రాతను సహించబోమని ఎస్వీయూ వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. విజయవాడలో దళితుల ఆత్మగౌరవానికి ప్రతీకగా 206 అడుగుల అంబేడ్కర్ సామాజిక న్యాయ మహాశిల్పాన్ని ఆవిష్కరిస్తే టీడీపీ అనుకూల మీడియా ఈ కార్యక్రమంపై కూడా విషపు రాతలు రాయడంతో తిరుపతి ఎస్వీయూ ప్రధాన గేటు వద్దగల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద శనివారం ఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రజ్యోతి, ఈనాడు పత్రిక ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల మంది దళితులు అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు విచ్చేసి సంఘీభావం తెలియజేశారన్నారు. దళిత వ్యతిరేకి చంద్రబాబుకు అంబేడ్కర్ విగ్రహం నెలకొల్పడం ఇష్టం లేక అవమానించి మాట్లాడడం దారుణమని విమర్శించారు. జగనన్న ప్రజాదరణను చూసి ఓర్చుకోలేక చంద్రబాబు పిచ్చివాడిలా ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. పచ్చ పత్రికలకు బాబుకు వంతపాడుతున్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు యుగంధర్, ముని, నరేష్, మనోజ్, శ్రీను, బోస్, అజిత్, సుకుమార్, 23వ డివిజన్ నాయకులు మధుసూదన్ నాయుడు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతి అర్బన్ : రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా పోస్టర్‌ను కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆవిష్కరించారు. శనివారం కలెక్టరేట్‌లో డీటీసీ సీతారామిరెడ్డి, జిల్లా రవాణా అధికారి ఆదినారాయణరెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని కోరారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

అవగాహన లేకే అసత్య ఆరోపణలు



మాట్లాడుతున్న రామ్‌కుమార్‌రెడ్డి, పక్కన మేరిగ మురళీధర్

గూడూరురూరల్ : ప్రతిపక్ష నేత చంద్రబాబుకు అవగాహన లేకే తనపై అసత్య ఆరోపణలు చేశారని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయ కర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. శనివారం గూడూరులో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చేసిన ఆరోపణలపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఎక్కడకు పిలిచినా వస్తానని స్పష్టం చేశారు. బాబు నిర్వహించిన ప్రాంగణంలోనే గతంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కూడా సభ నిర్వహించారని అప్పటికి ఇప్పటికీ ఎంతటి తేడా ఉందో ప్రజలు గమనించాలని కోరారు.కార్యకర్తలు, నాయకులు తప్ప జనం లేకుండా సభ నిర్వహించే దుస్థితిలో టీడీపీ ఉందని ఎద్దేవా చేశారు. గతంలో బాబు వస్తే జాబు గ్యారంటీ అని చెప్పి తన కుమారుడు లోకేష్‌కు మంత్రి జాబ్ ఇచ్చారని ఆరోపించారు. ఇప్పుడు భవిష్యత్‌కు గ్యారంటీ కూడా తన కుమారుడికే వర్తిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని స్పష్టం చేశారు.

నేడు నాయుడుపేటలో 'సాధికార యాత్ర'



ఎమ్మెల్యే సంజీవయ్య

నాయుడుపేట : పట్టణంలో ఆదివారం సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నాయుడుపేటలోని విజయగణపతి ఆలయం నుంచి యాత్ర ప్రారంభమై బజారు వీధి మీదుగా గడియారం సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ వరకు కొనసాగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, పార్టీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు చేకూరిన మేలును వివరించేందుకే యాత్ర చేపడుతున్నట్లు వివరించారు. అనంతరం పాత బస్టాండ్ వద్ద సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు, నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణాన్ని పరిశీలించారు.

ఇన్‌చార్జి డీటీఓగా ఆదినారాయణ



తిరుపతి మంగళం : జిల్లా ఇన్‌చార్జి రవాణా శాఖ అధికారిగా ఆదినారాయణ శనివారం తిరుపతి మంగ ళంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. డీటీఓ సీతారామిరెడ్డి ఉద్యోగోన్నతిపై బదిలీ కావడంతో గూడూరు ఆర్‌టీఓగా పనిచేస్తున్న ఆదినారాయణకు అదనపు బాధ్యతలు అప్పగించారు.